# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 29 జనవరి, 2025 | పేజీలు : 08


## విజ్ఞానవంతమైన సమాజం కోసం గ్రంథాలయాలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** విజ్ఞానవంతమైన సమాజం కోసం గ్రంథాలయాలు పాఠకులకు, పుస్తక ప్రియులకు ఉపయోగకరంగా జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రంథాలయంలో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉంచాలన్నారు. 202425 ఆర్థిక సంవత్సరం ఖర్చు చేసిన నిధుల వివరాలు, 2025 26 బడ్జెట్ అంచనాలు ఆమోదం కోసం పంపేందుకు అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జె.హరిప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి, డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ

### జిల్లా రవాణా శాఖ అధికారి సందాని

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తే, రోడ్ ప్రమాదాలను నియంత్రించవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి సందాని అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2025 లో భాగంగా తెలంగాణ జెన్కో, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని, అందులో ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అతి ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ , నెగ్లిజెంట్ అండ్ ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పష్టం చేశారు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మొహమ్మద్ సందని సూచించారు. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీవింగ్ ఇంచార్జ్ రఘుపతి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ లాల్, శ్రీనివాస్, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి దాటిన వీరన్న జాతర ఆదాయం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాస్థానంలో మంగళవారం జాతర ఆదాయం లెక్కించారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన జాతర బ్రహోత్సవాల్లో రూ.1,10,36,563 ఆదాయం సమకూరినట్లు ఇఒ పి.కిషన్ రావు తెలిపారు. టికెట్ల ద్వారా రూ.30,71,341టెండర్లతో రూ.43,38,000, హుండీ రూ.36,27,222 ఆదాయం వచ్చిందన్నారు. 8గ్రాముల బంగారం, 1కిలో 900గ్రాముల మిశ్రమ వెండి కానుకలు వచ్చాయని తెలిపారు. గత జాతరకు వచ్చిన ఆదాయం కంటే ఈసారి రూ. 15,97,058 ఆదాయం ఆదనంగా సమకూరినట్లు వెల్లడించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ లెక్కింపును పర్యవేక్షించారు. కొత్తకొండ శ్రీ సరస్వతీ సేవా సమితి, హనుమకొండ శ్రీనివాస సేవా సమితి, వరంగల్ శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి, హుస్నాబాద్ గోమాత సేవా సమితి సభ్యులు వాలీంటర్లుగా లెక్కింపులో పాల్గొన్నారు. అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, రమేష్, సందీప్, శివకుమార్, శరత్చంద్ర, శ్రవన్, సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, అనూష, రాజు, రాజేందర్, పాల్గొన్నారు.

### పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా..

# ముఖ్యమంత్రి సహాయనిధి

### లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం / హనుమకొండ టౌన్ :** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎంపి నివాసంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 5గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ2లక్షల 55వేల విలువగల చెక్కులను అందజేశారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వరంగల్ ప్రజల ఎన్నో ఏండ్ల కళను గౌరవ ముఖ్యమంత్రి రెడ్డి నెరవేర్చారని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పేరున్న వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి 6 వేల కోట్లు కేటాయించారని అన్నారు. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్, భూగర్భ డ్రైనేజీ, మామునూరు ఎయిర్ పోర్టు, కాజీపేట జంక్షన్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజా పాలనలోకి అడుగులు పెట్టాం అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అందజేస్తుందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన మన అగ్రిటెక్ రమేశ్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** సోషల్ మీడియా వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సోమలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్‌ను మంగళవారం మన అగ్రిటెక్ సంస్థ చైర్మన్ పాశికంటి రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, మంత్రి కొండా సురేఖతో కలిసి దిగిన ఫొటోను పాశికంటి రమేశ్ కానుకగా ఇచ్చారు.



# బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

### నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** భారత దేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరమ్మపై , తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేశారని, వెంటనే ఆ అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ తో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ మొట్టమొదటి మహిళ ప్రధానమంత్రి ఇందిర గాంధీపై, తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్‌ని అమిత్ షా చెప్పులు మోసే బండి సంజయ్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానికం క్షమించదన్నారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫీక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఫార్మసీలో ఉద్యోగ అవకాశాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్ ట్రైనింగ్ ఫార్మసిస్ట్ ఫార్మసీ అసిస్టెంట్ రిటైల్ ట్రైనింగ్ అసోసియేట్ తదితర కొలువులకు బుధవారం వరంగల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ లో జాబ్ మేళా ఉందని, అర్హత గలవారు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎంపి ఒ దయాకర్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

## పిల్లల గుండె వైద్య ఉచిత శిబిరం

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజిఎం హాస్పిటల్ లో ఈనె 30న కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ గారి ఆదేశానుసారం ఆర్‌బిఎస్‌కే, డిఈఐసి, అపోలో హస్పటల్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నటువంటి 0 నుంచి 18 సంవత్సరాల వరకు పిల్లలకు ఉచితంగా టూడీఎకో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం పిల్లల ఓపి విభాగం పైన డిఈఐసి సెంటర్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. కావున వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మండలంలోని శామీర్‌పేట గ్రామంలో గనిపాక లక్ష్మయ్య తల్లి చంద్రమ్మ (85) మృతిచెందగా విషయం తెలుసుకుని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచనల మేరకు జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల్వ నాగరాజు, సిద్దులు, శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతతో ప్రజా సంఘాలు పనిచేయడం అభినందనీయం

### సంగెం మాజీ ఎంపిపి కందగట్ల కళావతి




**ప్రజాపక్షం /సంగెం :** సామాజిక భాద్యత తో ప్రజా సంఘాలు పనిచేయడం అభినందనీయం అని మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. పద్మశాలి భవన్ లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆధారిత సంఘాల నాయకులకు లింగాధారిత హింస నివారణ, పరిష్కారా లపై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. సామాజిక చైతన్యంలో ముఖ్య పాత్ర వహిస్తూ, గ్రామం లోని సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి సహకరిస్తున్నారని, మహిళా సమస్యలను, కుటుంబ సమస్యలను కూడా గుర్తించి నివారించాలని అన్నారు.మహిళలు కుటుంబ అభివృద్ధి లోనే కాకుండా సమాజం లో కూడా గౌరవస్థితి లో ఉన్నారని అన్నారు. అలాగే మహిళ పైన, ఆడపిల్లలు పైన జరుగుతున్న దాడులు, హింస ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని, ప్రశ్నిచాలని, ప్రతిఘటించాలని అన్నారు. గ్రామాలలో కుటుంబ హింస కు కారణాలను, సహకరించే వ్యవస్థ లను అందరికి తెలియజేయాలని అన్నారు. సంస్థ సమస్యలలో ఉన్న మహిళలకు వృత్తి నైపుణ్య కార్యక్రమాలు, అవసరం అయినా కుటుంబాలకు కౌన్సిలింగ్, హక్కులు కల్పించడానికి న్యాయ సహాయం, అందిస్తున్నారని అన్నారు.ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ మహిళా సమస్యలపై అందరు మాట్లాడాలని, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మహిళలకు సహకరం అందించి,రక్షణ కల్పించే వ్యవస్థల సమన్వయం తో సమస్యలతో, హింసకు గురైన మహిళ లకు గ్రామ స్థాయి మహిళా సహాయత కమిటీలు అండగా నిలబడాలని కోరారు. సంగెం మండలం కమ్యూనిటీ లీడర్స్, సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ వనిత పాల్గొన్నారు.

## పెరిగిన ఇటుక బట్టీ కార్మికుల కూలీ రేట్లు



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** నర్సంపేట డివిజన్ లోని మండలాలు, గ్రామాలలో ఇటుక బట్టి యాజమాన్యాలు ఇటుకలను తయారు చేస్తున్న కూలీలకు గత ఒప్పందం ప్రకారం ప్రస్తుతం పెరుగుతున్న నిత్యాసుల వస్తువులకనుగుణంగా ఇటుక బట్టి కార్మికుల వేతనాలను పెంచాలని ఐ ఎఫ్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని శనిగరం క్రాస్ రోడ్డులో ఉన్న ఇటుక బట్టీలను సందర్శించి యజమాన్యాలకు ఐఎఫ్‌టియు సంఘం ఆధ్వర్యంలో ఒప్పంద పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడుతూ గత డిసెంబర్ 18న యాజమాన్యాలకు ఇటుకబట్టి కార్మికులు డిమాండ్ నోటీసులు ఇచ్చారు. ఈ డిమాండ్ నోటీసు ఇచ్చిన 15 రోజులకు యాజమాన్యం స్పందించాల్సి ఉన్నప్పటికీ అలా యజమాన్యాల స్పందించకపోవడంతో 2025 జనవరి 19 నుంచి ఇటుకకాబట్టి కార్మికులు సమ్మె చేశారన్నారు. ఈ క్రమంలో యజమాన్యాలకు కార్మిక సంఘం నాయకులకు రెండు దఫాలుగా కార్మికుల సమక్షంలో చర్చలు జరిగిన అనంతరం యజమాన్యాలు దిగివచ్చి ఒప్పందం కుదిర్చుకోవడం జరిగిందన్నారు. యజమాన్యాలకు ఇటుక బట్టి కార్మికులకు కార్మిక సంఘాలకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం గత రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లలో పెంచుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటుక బట్టీలు తయారయ్యే రంగం పూర్తిగా అసంఘటిత రంగమైనప్పటికీ కార్మికులు, ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా తమ వేతనాలను పెంచుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగెల కుమార్ డివిజన్ నాయకులు గొర్రె ప్రదీప్ ,రాజేందర్ , సురేష్ రాజు, శైలజ , దేవేందర్ రమేష్ తదితరులుపాల్గొన్నారు.

## మానుకోట మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మున్సిపల్ పాలకవర్గం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో నియామకమయ్యారు. మంగళవారం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోను మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ, ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, టిజిఓ నాయకులు పుష్ప గుచ్ఛం అందించారు

## కిక్ బాక్సింగ్‌లో సుభాష్ స్టేట్ ఫస్ట్







**ప్రజాపక్షం/నెక్కొండ:**జనవరి 26, 27 తేదీలలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించయంగా 69 కేజీల కేటగిరిలో ప్రథమ స్థానం సాధించిన వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని కొణిజేటి బిక్షపతి కుమారుడు కొణిజేటి సుభాష్, రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం సాధించడంతో సుభాష్‌ను అతని తల్లిదండ్రులను, నెక్కొండ మండలం కేంద్రానికి చెందిన అన్ని రాజకీయ పక్షాలు అధికారులు అభినందించాయి. ఆర్య వైశ్య సంఘ పట్టణ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత కొణిజేటి బిక్షపతి, కుమారుడు సుభాష్ కిక్ బాక్సింగ్లో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం సాధించడంతో పలు వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆందోళన కేసులో కోర్టుకు హాజరైన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** 2018లో మతోన్మాది చేతిలో హత్యకు గురైన మట్టవాడ సాయిబాబా గుడి లోని అయ్యగారు సత్యనారాయణ కుటుంబానికి మద్దతుగా నాడు హన్మకొండలో నిరసన కార్యక్రమం చేపట్టగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హన్మకొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా వారు మంగళ వారం పిటిసి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తదుపరి విచారణ మార్చ్ 10వ తేదీకి వాయిదా వేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ హత్యకు నిరసనగా నాడు హిందువులందరు సంఘటితమై చేసిన పోరాటానికి గాను జనవరి 24న వరంగల్ జిల్లా కోర్ట్ మతోన్మాది సయ్యద్ హుస్సేన్‌కు జీవిత ఖైదీ శిక్ష తీర్పు విధించడం జరిగిందని, ఈ తీర్పును స్వాగతిస్తూ ఈ పోరాటంలో తాము కూడా బాగస్వాములైనందున గర్విస్తున్నామని బీజేపి నాయకులు తెలిపారు. కేసులైనప్పటికీ అంతిమంగా మతోన్మాదికి శిక్షపడడం ద్వారా న్యాయం జరిగిందని కోర్టుకు హాజరైన వారు హర్షం వ్యక్తం చేశారు.కోర్టుకు హాజరైన వారిలో 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమలకిషన్ , హన్మకొండ జిల్లా బీజేపీ జిల్లా కార్యదర్శి బైరి శ్రవణ్ కుమార్, బీజేపీ జిల్లా నాయకులు పొనగోటి వెంకట్ రావు, మోత్కూరి రాము, సిరిపురం శ్రవణ్, భాస్కర్ ఉన్నారు.

## క్రీడా జెర్సీలు అందజేత



**ప్రజాపక్షం/ వరంగల్ :** కరీంనగర్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా టోర్నమెంట్ లో పాల్గొంటున్న వరంగల్ జిల్లా ఫుట్ బాల్ పోలీస్ టీమ్ కు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఎలెక్ట్ గవర్నర్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ SR యూనివర్సిటీ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ క్రీడా జెర్సీలు అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొంటున్న పోలీస్ క్రీడాకారులను అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానం గెలుపు పొందాలని, అలాగే జాతీయ స్థాయిలో కూడా పాల్గొని మంచి ప్రదర్శన కనబరిచి టోర్నమెంట్ లో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏబీపీ తడక కుమార్ స్వామి గౌడ్, ఎంజీఎఫ్ అధ్యక్షులు బాల్నే శరత్ బాబు , ప్రధాన కార్యదర్శి బూర రాంచందర్, సహాయ కార్యదర్శి శోభ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రజాప్రభుత్వ లక్ష్యం





**ప్రజాపక్షం/రాయపర్తి:**మంగళవారం రోజు రాయపర్తి మండల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటానికి, పాలాభిషేకం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సంబరాలు చేసుకున్న కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమవాద ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మందపూరి మహేందర్, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, ఏస్టీ సేల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**హసన్ పర్తి :** వర్ధన్నపేట శాసనసభ్యులు కె .ఆర్ .నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హసన్ పర్తి మండల పరిధిలోని ఎర్రగట్టుగుట్ట జంక్షన్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులు పో రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిగి నందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాల అభిషేకం చేశారు.అనంతరం పిఏసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి.తిరుపతి, కాంగ్రెస్ నాయకులు అనిల్ మీడియాతో మాట్లాతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 4 పథకాలను పైలను ప్రాజెక్టులో భాగంగా పెంబర్తి గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారని గుర్తు చేస్తూ గత 10.సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డువిడుదల చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం మాటిచ్చిందంటే మాట తప్పదని. అలాగే అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి. ఇందిరమ్మ ఇల్లు వస్తుందని, ఎవరు అధర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో 66 డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ మంద రాజు, జన్ను రవీందర్ ,దయాకర్ ,పుల్ల రవీందర్, బస్కురి. శ్రీనివాస్ ,నరోత్తం రెడ్డి.రాజిరెడ్డి,చాణిక్య రెడ్డి, బుక్యరాజ్. రవి,చిర్ర విజయ్. బిగుల్లా సురేష్. స్వాతి. మదన్ గౌడ్ ,మధుసూదన్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి,ఎర్ర. ప్రకాష్, సునీల్ , తిరుపతి,ప్రభాకర్ , మొగిలి, దేవేందర్ ,శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**కమలాపూర్:**హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రభుత్వం ఎంపిక చేసి గ్రామంలో లబ్ధిదారులందరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయిన సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర సిఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చిత్రపటానికి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు, మహిళలు కృతజ్ఞతలతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసామ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ.... రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర సిఎం రేవంత్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకి గ్రామస్థులందరూ రుణపడి ఉండాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌గా, ఎంపిటిసిలు గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మార్కెట్ కమిటి డైరెక్టర్ సముద్రాల కృష్ణ మాట్లాడుతూ.... దేశరాజుపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా గుర్తించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయడంతో లబ్ధిదారుల కళ్ళల్లో వెలుగులు నిండాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సముద్రాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, సముద్రాల ప్రభాకర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## నంది అవార్డుకు ఎంపికైన శాంతి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలంగాణ ఉద్యమ, ప్రజా కళాకారిని బంగారు నందిఅవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సెస్ ఉమెన్స్ బ్యూటీ సొసైటీ వారి ప్రిన్సెస్ బ్యూటీ మాషం స్టూడియో పిబిఎంఎస్ ప్రెసిడెంట్ తాళ్ళ సునిత రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఊర్వశి పటేల్ లు తెలిపారు. చిన్నతనం నుండి కళల పట్ల ఆసక్తి కనబరుస్తూ గ్రామాలలో జరిగే పండుగలు పబ్బాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గ్రామస్తులు అందరి మన్ననలను పొందడం జరిగింది. అప్పటికే వామ పక్ష ఉద్యమాలు బలంగా ఉండడంతో అటువైపు ఆసక్తి కనబరుస్తూ అనేక వేదికల పైన డప్పు కళాకారినిగా పేరు తెచ్చుకోవడం జరిగింది. అదేవిధంగా సమాజంలో జరుగుతున్న సామాజిక రుగ్మతలైన వరకట్న దురాచారం మద్యపాన నిషేధం నిరక్షరాస్యత బాల్యవివాహాలు మహిళలపై జరుగుతున్న దురాగాతలపైన సాంఘిక దురాచారాలపై జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ ఎన్నో కార్యక్రమాలు జిల్లా నలుమూలల అనేక వేదికల ద్వారా ప్రదర్శించడం జరిగింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో డప్పు సంకనేసి కాలికి గజ్జ కట్టి ఉన్న ఊరును కన్నబిడ్డలను విడిచి తెలంగాణ అస్తిత్వ సాధన కోసం చెరజిక్కిన తెలంగాణ తల్లి స్వేచ్ఛ కోసం ఉధృతంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక ధూమ్ దాముల ద్వారా పాటలతో వీధినాటికలతో డప్పు కళాకారినిగా తెలంగాణ వచ్చేవరకు తన వంతు పాత్ర పోషించడం జరిగింది. కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అనే నినాదాన్ని నమ్ముకొని నిత్యం కళా రంగంలో కొనసాగుతూ తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా నాయకురాలుగా బాధ్యతలను నెరవేరుస్తున్నారు. కాగా తనకు ఈ సంస్థ ద్వారా నంది అవార్డు రావడం తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన పిబిఎంఎస్ సంస్థకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని శాంతి తెలిపారు.

## మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/ పరకాల:** పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల పదవి కాలం ముగిసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను స్థానిక వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క చిరంజీవి సన్మనించాడు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సహకారంతో పరకాల పరిధిలోని వార్డులలో అభివృద్ధి, వంద పడకల ఆసుపత్రి దామర చెరువు మినీ ట్యాంక్ బండ్ డిగ్రీ కళాశాల మోడల్ మార్కెట్, మినీ స్టేడియం, పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణం, ఐసిడిఎస్ నూతన భవనం, డ్రైనేజీలు, మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లాంటి పలు అభివృద్ధిని చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ న కార్యకర్తలకి, ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉండి తమ స్థాయిలో ప్రాధాన్యతను కాపాడుకోవడం ఎంతో ఆనంద దాయకమని, భవిష్యత్తులో, మీరు పరకాల పట్టణ ప్రజల ఆదరాభిమానాలు పొంది మరింత ఉన్నత పదవులు, అధిరోహించాలని, మనస్ఫూర్తిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మా సేవలను గుర్తించి మాకు సన్మానం చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీకి చాల్లా ధర్మారెడ్డికి అంకితభావంతో ముందుండి పనిచేస్తామనారు.ఈ సన్మాన కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు దామేర మొగిలి, అడప రాము, పాలకుర్తి గోపి, బండి రమాదేవి సారంగపాణి,శనగరపు రజిని నవీన్, గొర్రె స్రవంతి రాజు, కోఆప్షన్ సభ్యులు ఫాతిమా హమీద్, షబ్బీర్ ఆలీ, పాడి భగవాన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వరించడం పట్ల ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కార్యదర్శి కాడ పాక శ్యామ్ మాదిగ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏపీ తెలంగాణలో ఆయన చేసిన సామాజిక సేవలకు అత్యంత ప్రతిష్టకమైన పురస్కారం లభించిందన్నారు ఎస్సీ వర్గీకరణకు 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలను తట్టుకొని వర్గీకరణ కోసం బాటలు వేసిన మందకృష్ణ మాదిగ కృషి పట్టుదలకు అవార్డు వరించిందని తెలిపారు. మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మాదిగలకు మాదిగ ఉప కులాల హక్కులకై ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమ నాయకుడు ప్రభుత్వ పథకాలు ఉద్యోగాలు అన్ని వర్గాల ప్రజలకు దక్కాలని మందకృష్ణ మాదిగ పోరాటాన్ని



గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ 108 సేవలను అందించడానికి మందకృష్ణ మాదిగనే కారణమని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శాసనసభలో తెలిపారని గుర్తు చేశారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృష్ణ మాదిగ ఎంత కృషి చేశానన్నారు. ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్ పోరాడి సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకె దక్కుతుందని శ్యామ్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కేంద్ర మంత్రులు అమిత్ షా కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపూడిలో సిఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/మరిపెడ:** మండలంలోని గుండెపూడి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సూరబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు బాధితులు పెద్దపులి బికార్య, దుబ్బాక శ్రీను, బోడపట్ల లింగన్న, మంద సక్కులు, బింగి సుహాసిని, రేఖ శ్రీనివాస్, బైరోజు బ్రహ్మాచారిలకు రూ.4లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాటాడుతూ పేదలకు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రజా ప్రభుత్వం, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ పనిచేస్తున్నారన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు రేఖ శ్రీనివాస్,పులుసు మల్లేష్, పెద్దపులి శ్రీను, ఉప్పలయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేఖ ప్రవీణ్‌కుమార్, యాకస్వామి, నాగ చారి,మహేష్,వెంకటేష్,బోడపట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్ ఐడికార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** మండలంలోని దాట్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్ధులకు టై బెల్ట్ ఐడికార్డులను చింతల సురేష్,మానస,సహకరంతో తొర్రూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణి చేశారు.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ పాష మాట్లడుతు ప్రాథమిక పాఠశాలలో బలహిన వర్గాల విద్యార్ధులు విద్యాను అభ్యసిస్తున్నారాని వారికి టిచర్ క్లాబ్ వారు చేయుత అందించడం అబినందనీయమన్నారు.క్లబ్ అధ్యాక్షులు చింతల సురేష్,మానస,అర్ధిక సహకరంతో విద్యార్ధులకు అందించడం అబినందనీయమన్నారు. సినియర్ ఉపాధ్యాయురాలు జి.అనిత,మాట్లాడుతు ప్రాభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విధ్యా అందుతుందన్నారు.దాతలు సహకరించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, కవిత,అపర్ణ,ఎద్దు వేంకన్న, సూరం ఉపేందర్ రెడ్డి.రాయపల్లి యకయ్య,చింతీరామయ్య తోట రమేస్, ఇల్లందుశ్రీనివాస్,రవిందర్,అనిత,ఉమా,తదితరులు పాల్గోన్నారు.

## తూనికలు కొలతల శాఖ తనిఖీలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** జిల్లా ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్, వింజమూరి సుధాకర్, ఫెర్టిలైజర్, ఎలక్ట్రికల్, భారత్ గ్యాస్, ఫ్లెఉడ్ షాపులు తనిఖీ చేసి గ్యాస్‌తూకం వేశారు. ఫెర్టిలైజర్, ఎలక్ట్రికల్ లకు రూ.25వేలు జరిమానా విధించారు. అలాగే మూడు ఫ్లెఉడ్ షాపులకు లీగల్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పి రేట్లు, తయారీదారు, తేదీ లేకుండా వస్తువులు అమ్మితే వారిపైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్యాస్‌కు ధరను కూడా రసీదుపై ఉన్న రేటు మాత్రమే వసూలు చేయాలని, అదనంగా వసూలు చేసినట్లు పిర్యాదులు వస్తే ఆయ గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. అలాగే వినియోగదారుడి ఇబ్బందులకు గురిచేస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని, వినియోగదారులు కూడా వినియోగదారుల సమాచార కేంద్రం మహబూబాబాద్, లీగల్ మెట్రాలజీ జిల్లా కలెక్టరేట్‌లో పిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు.

# బాలికల సాధికారతే దేశాభివృద్ధికి పునాది

## జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** బాలికల సాధికారితే దేశాభివృద్ధికి పునాధి అని జెండర్ స్పెషలిస్టు రమాదేవి అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామ జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో బేటి బచావో బేటి బచావో.. బేటి పడావో పథకంపై అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పిఆర్ పిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి విచ్చేసిన జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆడపిల్లలు పట్టుదలతో చదువు కుంటే సాధించలేనిది లేదన్నారు. చదువు జీవితానికి వెలుగునిస్తుందని, బాలికలు చదువు ద్వారా సమాన అవకాశాలు పొందవచ్చని చదువు ద్వారానే బాలికా సాధికారిక సాధ్యమవుతుందని వివరించారు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా దుష్ప్రభావాలకు లోను కావద్దని, లౌకిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకొని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, అది చదువు ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలల అక్రమ రవాణా, ఆడపిల్లల హక్కుల గురించి అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నెంబర్స్ 100,1098, 181, 112, 14567,155326, 193 సవివరంగా తెలియజేశారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని అంటూ పౌష్టిక ఆహార గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పిఅర్ పిత మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించడానికి చక్కటి అవకాశాలు ఉన్నాయని అవకాశాల నందిపుచ్చుకోవడానికి చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకొని అత్యున్నత స్థానాలకు చేరుకొంటేనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు .జెడ్ పి హెచ్ ఎస్ గురిజాల బాలికలు చదువుతోపాటు సహపాఠ్యఅంశాలలో ముందున్నారని ఇది వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్, ఏ చంద్రకళ ఎం నాగరాణి ఎండి రాయబోస్ వి రవికుమార్ బి రవీందర్ బి రమేష్ ఎం రాజేష్ సిహెచ్ సంతోష్ డి రమేష్ మరియు విద్యార్థినిలుపాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ఎస్ఐ బి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతి పరిజ్ఞానంతో రాబోయే దుష్ప్రభావాలను ఎలా ఎదు ర్కొవాలో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మొబైల్ ఆఫ్‌లతో అసంబంధిత లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో యువత డ్రగ్స్‌కు బానిస కావడం వలన పూర్తిగా కేంద్రీయ నాడి వ్యవస్థ దెబ్బతింటుందని తెలిపారు. ఈ రెండు అంశాలపై ఎలాంటి సందేహాలు, సలహాలు విద్యార్థిని, విద్యార్థుల వద్ద ఉన్నట్లయితే పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు లేదా పోలీస్ హెల్ప్‌లైన్‌లకు సమాచారాన్ని అందించాల్సిందిగా కోరారు. స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ కొలగాని రజినీకాంత్, అధ్యాపక బృందం సుకృత, శిరీష, రంజిత్‌రెడ్డి, సురేష్, రతన్‌సింగ్,పోలీస్‌సిబ్బంది భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతను చాటుదాం.. వర్గీకరణను ఆపుదాం

## జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం కన్వీనర్ రమణమూర్తి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ స్ఫూర్తిగా కాపాడుతూ, దళితుల ఐక్యతకు పాటుపడతామని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణామూర్తి అన్నారు. మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్టహౌస్ ఆవరణలో మండల అధ్యక్షుడు మంచాల భూషణం అధ్యక్షతన జరిగిన మాల మహానాడు మండల విస్రృత కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రమణమూర్తికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ వారసులుగా దళితుల ఐక్యత ఎజెండాగా, ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. జాతి హక్కు కోసం ప్రజాస్వామ్య పద్దతిల్లో రాజీలేని పోరాటాలు చేస్తామని యావత్ మాల జాతిని ఒక్క తాటిపైకి తీసుకువచ్చి మాదిగలను రెచ్చగొడుతున్న మనువాదుల కళ్లు తెరిపిస్తామని అన్నారు. జాతీయ జెండాను, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని వారు కులాల కుంపట్లు రగిలిస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణకు మద్దతుగా నిలుస్తూ, రాజ్యాంగేతర శక్తులగా వ్యవహరిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగారుస్తున్న వారికి కనువిస్తూ కలిగిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో మాల మహానాడు తీసుకున్న అనేక కార్యక్రమాల్లో జాతి యువత, విద్యార్థిని, విద్యార్థులు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు కాల్వ సుందర్ రావు, మహానాడు సీనియర్ నాయకుడు కాల్వ సుందర్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మండలాధ్యక్షుడు సాదనపల్లి శ్రీను, మంచాల వెంకటస్వామి, తోటమల్ల కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి కాలనీ జోలికి వస్తే ఖబడ్దార్



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని బిసి కాలనీలోని నిరుపేద పద్మశాలి కులస్థులు రోడ్డెక్కారు. పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఇండ్లు నిర్మించుకుంటే ఎస్‌సి కులానికి చెందిన కొందరు భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతూ మమ్మల్నీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిసి కాలనీ కుటుంబాలంతా కమలాపూర్ పద్మశాలి పట్టణ కమిటి ఆధ్వర్యంలో దండు కట్టాయి. మంగళవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో రెవెన్యూ కార్యాలయంలో సదురు బాధితుల పై కంప్లైంట్ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. బిసి కాలనీలో 122 మందికి 1987 లో ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు కేటాయిస్తే కమలాపూర్ కు చెందిన పుల్ల రాజ్ కుమార్ తో పాటు మరికొంత మంది కాలనీ వాసులను కొద్ది సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ డబ్బుల వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇండ్లు కట్టుకుంటుంటే మాకు చెందిన భూమి అంటూ ఇంటి ని ర్మాణాలు ఆపుతూ ఇబ్బందులకు గురి చేయడంతో పా టు డబ్బులు డిమాండ్ చేయడంతో కొద్ది సంవత్సరాలు గా అప్పులు చేసి మరి డబ్బులు చెల్లించామని, మహిళల ని చూడకుండా దురుసుగా మాట్లాడడంతో పాటు పద్మశాలి కులస్థులను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం చేసుకుంటే ఇంటిల్లిపాదితో కలిసినిరాహార దీక్షకు పూనుకుంటామని మాకు న్యాయం చేయాలని బిసికాలనీవాసులుఆఫీసర్లను కోరుతున్నారు.

# బిసిల రాజకీయ సభకు భారీగా తరలిరండి

## ఆత్మకూరు మత్స్యా సంఘం అధ్యక్షుడు గుండెబోయిన భిక్షపతి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఫిబ్రవరి 2న ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వరంగల్ నందు జరుగుతున్న బిసి రాజకీయ సభకు భారీగా తరలిరావాలని మత్స్య సంఘం అధ్యక్షులు గుండెపోయే రాజు పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆవరణలో బిసి రాజకీయ సభ వాల్పోస్టర్ ఆవిష్కరించి, మాట్లాడుతూ బిసి కులాలలో ఐక్యత లేకపోవడంతో అగ్రవర్ణాలు అలుసుగా భావించి బిసి కులాలను అనిచి వేస్తున్నాయని అన్నారు. బిసిలంతా ఏకమై ఐకమత్యంతో ఉద్యమించి బిసిల సత్తా చూపాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా బిసిలు ఉన్నా కూడా ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలే ఉన్నత ఉద్యోగాల్లో, రాజకీయ పదవుల్లో కొనసాగుతూ బిసిలను అణచివేస్తూ బిసిల మనుగడకు విఘాతం కలిగిస్తున్నారు. బిసి ఏలికలుగా ఉన్నప్పుడే బిసిలకు ఉద్యోగాలు, వ్యాపార, ఆర్థిక చేయూత, అన్ని రంగాలలో బిసిలకు సహాయ సహకారాలు అందడంతో ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతారన్నారు. అప్పుడే బిఆర్ అంబేద్కర్ ఆశయాలు నిజమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బయ్య శ్రీనివాస్,భాషబోయిన సాగర్, కుక్కల రఘుపతి, శ్యామ్, కుమార్,భయ్యా కుమారస్వామి,తిరుపతినరేష్ పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణకు దళితులంతా మద్దతు ఇవ్వాలి

## ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు సురేష్



**ప్రజాపక్షం/మంగపేట:**తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిండు వర్గీకరణ అమలు చేయకుండా కొందరి లాభం కొరకు నాయకులు చక్రం తిప్పారు. ఫిబ్రవరి 7వ తేదీ లోపు రేవంత్ ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణపై ఒక స్పష్టత రాకుంటే తెలంగాణ ఒక రణరంగంగా మారుతుందని, మాదిగ డబ్బులకు రేవంత్ ప్రభుత్వానికి తిప్పలు తప్పవు మనం కొట్లాడుకుంటే మూడవ మనిషికి సందు దొరికినట్లే కొట్టుకున్న తిట్టుకున్న మనమందరం అంబేద్కర్ వారసులం దళితులం అందుకని ఎస్‌సి వర్గీకరణకు దళిత వర్గానికి చెందిన దళితులంతా మద్దతు ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ కోరారు. మీడియాతో మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన అనంతరం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు 75 సంవత్సరాలు కావస్తుంది. ఇంకా మన ఎస్‌సి కులస్తులు ఊర్లో ఉన్నారో ఊరు బయట ఉన్నారో తెలుసుకోండని, 59వ షెడ్యూల్ కులాలకు చెందిన మనమందరం ఉమ్మడిగా కలిసి మెలిసి ఉన్నామన్నారు.ఇప్పటికైనా షెడ్యూల్ కులానికి చెందిన దళిత సోదరులంతా ఒక్కతాటిపైకి వచ్చి ఎస్‌సి వర్గీకరణకు మద్దతు ఇవ్వండి ఏబిసిడిలా అప్పుడు ఎస్‌సి కులానికి చెందిన వారందరం ఎదుగుతాం రిజర్వేషన్లు అనుభవిస్తాం అందరం కలిసి అభివృద్ధి చెందుదాం మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని జై కొట్టి దళిత జాతి సోదరులందరు ఒక్కటే అని దేశానికి చాటి చెప్పాలి

# లిబర్టీ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాకారం గ్రామ సమీపంలోని లిబర్టీ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ మోటార్ వెహికిల్ చట్టం గురించి విద్యాహక్కు చట్టం గురించి, బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి, బాల కార్మిక చట్టాల గురించి, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో క్రీడాస్థలం మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో యువతకు క్రీడాకారులకు క్రీడా ప్రాంగణం స్థలం లేక చాలా ఇబ్బంది పడుతున్నామని మండల యువత క్రీడాకారులు క్రీడా ప్రాంగణం స్థలం మంజూరు చెయ్యాలని మండల తహసీల్దారు తోట రవీందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. క్రీడాకారులు యువకులు మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు ఆడితే యువతకు ఎంతో ఉపయోగపడుతుందని అన్ని వసతుల నడుమ పలు క్రీడాంశాలలో నైపుణ్యాలతో మెరుగుపరచుకోవాలని ఆటు ఆడదామంటే క్రీడా స్థలం లేక మా ప్రతిభను గుర్తించలేకపోతున్నారు. మండలంలో ప్రతిభ కలిగిన ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారని, వారిని గుర్తించలేక పోతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడలలో రాణించి పోలీసులు అనేక శాఖలలో ఉద్యోగం పొందే అవకాశం ఉన్నప్పటికి క్రీడా స్థలం లేక క్రీడలలో రాణించలేక యువకులం నష్టపోతున్నామని, పట్టణాలకు దూరంగా మారుమూల అటవీ గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత సన్మార్గంలో ప్రయాణించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేందుకు అవసరమైన క్రీడాస్థలాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు.

# నిరంతరం ప్రజల్లోనే ఉంటా



## కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

**ప్రజాపక్షం/కొల్చారం:** నిరంతరం ప్రజల్లోనే ఉంటా ప్రజాసేవకే జీవితం కొనసాగుతుందని ఓడిన గెలిచిన నిత్యం ప్రజలతోనే ఉంటా అని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొల్చారం బాబా గార్డెన్ లోకొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ తరఫు న మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ స్వాగతం పలుకుతూ, ఇట్టి చెక్కుల మంజూరుకు సహకరించినందుకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇంచార్జి రాజి రెడ్డికి పాదాభివందనాలు తెలియజేశారు. మండలంలో సుమారుగా 13 గ్రామాలకు సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు 11,88,500 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించడం ఎంతో సంతోషకర విషయం అన్నారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయంలో సంవత్సరానికి నాలుగు కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధులు మంజూరు చేస్తే ప్రజా పాలన ప్రభుత్వంలో సంవత్సర కాలంలో 8 కోట్ల 40 లక్షల రూపాయలు పేద ప్రజల కొరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం సహాయనిధి అంటేనే పేదలకు ఎంతో ఉపయోగపడే పథకం కాబట్టి ఇట్టి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వర త్వరగా వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ పేదలకు చేయూతగా సీఎం సహాయ నిధి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఈ సీఎం సహాయనిధి నిధులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కొల్చారం మండలం పై ప్రత్యేక దృశ్య సారిస్తానని, ఎప్పుడు పిలిచినా కొల్చారం మండలానికి చేదోడుగా ఉంటూ నా వంతు సహకారం అందిస్తానని సందర్భంగా మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, సీనియర్ నాయకులు దేవన గారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు పట్నూరు అనిల్ కుమార్, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి మల్లేశం, డాక్టర్ బాలరాజ్, జోగిపేట విట్టల్ గౌడ్, జనార్దన్ రెడ్డి, అంజా గౌడ్, గొండ కృష్ణ, బీసీ సెల్ నాయకులు ఆగం గౌడ్, వెంకట్ గౌడ్, విజయ్ కుమార్, మాజీ సర్పంచులు నాయిని సునీత వెంకట్ గౌడ్, (గజిని), నాగరాణి నర్సింలు, ఎస్టీ సెల్ నాయకులు పాండు నాయక్, వర్ల చంద్రం, తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# కులదురంహకార హత్యలను అరికట్టండి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి (32) కులదురంహకార (పరువు హత్య) చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో కుల వివక్షను, కుల దురంహకార హత్యలను అరికట్టాలని, కులాంతర వివాహ జంటలకు రక్షణ కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జిల్లా అధ్యక్షులు డి.సంజీవ్ డిమాండ్ చేశారు. సూర్యపేట జిల్లా కేంద్రం లోని మామిండ్ల గడ్డ ప్రాంతంలో నివసిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి (32) సూర్యపేట తాళ్ళగడ్డకు చెందిన గౌడ కులానికి చెందిన భార్గవి ని గత 5 నెలల కింద నకిరేకల్ లో ప్రేమ వివాహం చెసుకున్నాడన్నారు. 2025 జనవరి 26 గణతంత్ర దినోత్సవం సాయంత్రం పథకం ప్రకారం తన స్నేహితుడైన బర్ల మహేష్ తో ఫోన్ చేయించడంతో నమ్మి వెళ్ళిన కృష్ణను భార్గవి సోదరుడు నవీన్ తన మిత్రులతో కలిసి ఓ ఇంట్లో బంధించి కండ్లలో పొడిచి హింసించి ఉరి వేసి హత్య చెశారన్నారు. మృత దేహాన్ని సూర్యాపేట పరిధిలోని పిల్లలమర్రి గ్రామ కెసి కెనాల్ కట్ట పై పడేశారని, మృతుడు తండ్రి పిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేసినందున నింధితులందరిని కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ డిమాండ్ చెస్తుందన్నారు. అదేవిధంగా ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో దళిత యువకుడు శ్రీకాంత్ ను కులాంతర వివాహం చేసుకున్న మహిళ కానిస్టేబుల్ నే తన తమ్ముడు అత్యంత దారుణంగా హత్య చేశాడని గుర్తు చేశారు. వరుసగా జరుగుతున్న కులదురంహకార హత్యలను అరికట్టాలని,కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, రాష్ట్రంలో కుల వివక్షత ను నిర్మూలించెందకు ప్రణాళికబద్ధంగా ప్రతినెల చివరన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించాలని కోరారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక



**ప్రజాపక్షం/పాపన్నపేట:** క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడిన వారు కృంగిపోక గెలిచినవారు గర్వపడగా క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మండల కేంద్రమైన పాపన్నపేటలో మంగళవారం రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇందులో సీనియర్ మెన్స్, సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ క్రీడాకారుల ఎంపిక కొనసాగింది. సీనియర్ మెయిన్స్ విభాగంలో ఆసిఫ్, నిఖిల్, రాకేష్, పవన్, మేఘరాజ్, సిద్ధి రాములు, వికాస్, ప్రకాష్,లోకేష్, నరేందర్ సాయి నిహాల్, చంటి, శివకుమార్, సుమిత్ర అశ్వినితో పాటు మొత్తం 36 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పిడి రమేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నరేందర్ గౌడ్, సాయినాథ్ రావు దాతలుగా వ్యవహరించగా, అసోసియేషన్ సభ్యులు గోపాల్, కుమార్, రవి, శ్రీకాంత్, శివ, శశి తదితరులు పాల్గొనగా ముఖ్య అతిథులుగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్, హెచ్ఎం మహేశ్వర్, మండల మాజీ విద్యాధికారి మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక పరీక్షలకు తప్పనిసరిగా హాజరు కావాలి

## ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ప్రథమ సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించిన పరీక్షలు కళాశాలలో నిర్వహించడం జరుగుతుంది. పరీక్ష ఫీజు చెల్లించిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాలని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఎవరైనా రాయకపోతే వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయినట్లు రావడం జరుగుతుంది. కావున అందరూ హాజరు కావాలని ఆయన తెలియజేశారు. ప్రథమ సంవత్సర విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష 30012025 ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించడం జరుగుతుంది. ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష 31012025 రోజు ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 నిర్వహించడం జరుగుతుంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ 01022025 రోజు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 నిర్వహించడం జరుగుతుంది. పరీక్షకు సంబంధించినటువంటి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.

# విలేకరిపై దురుసుగా ప్రవర్తించిన ఏఈని సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండలంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ అవినీతికి అడ్డు అదుపులేకుండా పోయింది. స్థానికంగా పనిచేసే అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు ఆ ఏఈ రెండేళ్ళ ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేయడం బాగా కలిసిస్తోంది. ప్రతి పనికి టు కట్టి వసూలు చేస్తున్నాడు. ఏ పని అయినా ఈయన రేటు కుదిరించిన తర్వాతే పని జరుగుతుందన్నఆరోపణలున్నాయి. అందుకను గుణంగానేఇదే మండలంలో పనిచేస్తున్న మరో లైన్మన్ను ఇటీవల బదిలీ చేశారు. అయితే అతను అక్క డికీ వెళ్లకుండా పాతస్థానంలోనే పని చేస్తూ అవినీతి అక్ర మాలకు పాల్పడుతున్నాడు. ఈయనతో ఓ అధికారి కుమ్మక్కైవినియోగదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతు న్నట్టు సమాచారం. ఓ రైతు నుంచి ట్రాన్స్ ఫార్మర్ కోసం రూ.15 వేలు తీసుకున్నట్టు తెలిసింది. అయితే ఆ సొమ్ము సరిపోదని రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు సమాచారం. అంత సొమ్ము ఇచ్చుకోలేని రైతు స్థానిక ప్రజాప్రతినిధి వద్దకు వెళ్లానని చెప్పడంతో రైతు దగ్గర నుంచి లైన మన్ జారుకున్నట్టు తెలిసింది. ఇంత జేస్తు అవినీతికి పాల్పడుతున్న ఈ అధికారి ఏఈ అవ్వార్డ్ అలీ రెండు రోజుల క్రితం ఉన్న తాధికారుల నుండి ఉత్తమ అవార్డు అందుకున్నాడు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అక్రమాలకు పాల్పడుతుఆఫీస్ లోనే దర్జాగా నిద్రిస్తున్న ఏఈ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. విషయం తెలుసుకుని న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్ట్ రామకృష్ణ పై చేయి చేసుకున్న ఏఈ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ గత 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్న బిన్నం చేసిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఇంచార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి కేవలం ప్రోటోకాల్ పైనే శ్రద్ధ తప్ప నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై లేదని వారు ఎద్దేవా చేశారు. మూడుసార్లు మంత్రిగా చేసి నర్సాపూర్ నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమీ లేదని వారు మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం ప్రజా పాలన కార్యక్రమాలు గ్రామాలలో చేపడుతుంటే స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజలను అధికారులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురుచేస్తు ప్రజా పాలన పథకాలను తప్పుదోవ పట్టించేలా ఎమ్మెల్యే సునీత రెడ్డి వ్యవహరిస్తుందని వారు మండిపడ్డారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి, గౌరవాన్ని కాపాడుకొని ఉంటే మంచిది లేదంటే ఇదే చివరి ఎమ్మెల్యే అవుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, ఉదయ్ కుమార్, హకీమ్, అశోక్, బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నరేష్, ఆంజనేయులు గౌడ్, రిజ్వాన్, నరేందర్ రెడ్డి, వినోద కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబిత ప్రతిభావంతుల స్కూల్ ని సందర్శన

## న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా న్యాయ సేవాదికార సంస్థ చైర్మెన్ ,జిల్లా ప్రదాన న్యాయ మూర్తి జి.భవాని చంద్ర ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మంగ ళవారం రోజు సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం మనోన్యాయ్ పథకం 2024 లో భాగంగా సంగారెడ్డి పట్టణం నందు గల సబిత ప్రతిభావంతుల స్కూల్ని సందర్శన చేయటం జరిగింది. ఈ సదర్శనలో బాగంగా జడ్డీ పిల్లల చదువుల ,ఆరోగ్య వివరాలు తెలుసుకొని వారికి కావాల్సిన న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంలో న్యాయమూర్తి బి.రమేష్, సిబిత స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మకు ఘనంగా బోనాలు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేటలో గంగమ్మకు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. మాఘ అమావాస్య పురస్కరించుకొని మంగళవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులో గల గంగమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపును డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసాల మధ్య, యువకుల డీజే స్టెప్పులతో జరిగింది. ప్రతి ఇంటి నుండి గంగపుత్ర సంఘం వారు బోనాలు సమర్పించి గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో మాఘ స్నానాలకు సర్వం సిద్ధం





**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని క్షేత్రంలో మాఘ అమావాస్య స్నానాలకు సిద్ధం చేశారు. పుణ్యస్నానాల కోసం తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ప్రాంతాల నుంచి సుమారు లక్షమంది వరకు భక్తులు వస్తారని దేవాదాయ శాఖ అంచనా వేస్తుంది. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడంలో కొంతవరకు అధికారులు విఫలమయ్యారు. మంజీరా నది ఒడ్డున ఆలయ ప్రాంగణంలో పుణ్య స్నానాలకు షవర్లు ఏర్పాటు చేశారు. చెక్ డ్యాంలో సైతం ఘనపూర్ ఆనకట్ట నుంచి నీటిని నింపారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యం కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేసి, ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. బొడ్మట్‌పల్లి, జహీరాబాద్, రాయిపల్లి, బీదర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు నిలపడానికి నాగ్సాన్‌పల్లి వైపు ఉన్న చెలిమెల కుంట వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్, నర్సాపూర్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను నిలపడానికి గడ్డ వద్ద ఏర్పాటు చేశారు. కాగా వనదుర్గా భవాని ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని రకాలుగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ పాటికే చెలిమెలకుంట ప్రాంతంలో పార్కింగ్ కోసం నేలను చదును చేసే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. అంతేకాకుండా కొల్చారం వైపు నుంచి వచ్చే భక్తుల కోసం నూతనంగా నిర్మించిన బ్రిడ్జీల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. వీటితో పాటు ఆలయం ముందు ప్రత్యేకమైన భారీకేడ్లు అలాగే పర్మనెంట్ వీఐపీల క్యూలైన్ కూడా ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ పాటికే ఏడుపాయల జాతరకు సంబంధించిన దుకాణాలు వెలిశాయి. భక్తులు స్నానం చేశాక బట్టలు మార్చుకోవడానికి సైతం తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.

నిండుకున్న చెక్ డ్యామ్

చెక్ డ్యామ్ లోకి ఒక గేటును ఎత్తి కిందికి నీటిని వదిలారు. దీంతో చెక్ డ్యామ్ నిండుకుంది. అయితే చెక్ డ్యామ్ పొంగిపోర్లి దుర్గామాత ఆలయం ముందు నుండి గలగల పారుతుంది. దీంతో భక్తులు చెక్ డ్యామ్లో పాటు మంజీరా నది పొడవునా స్నానాలు చేయడానికి ఏర్పాట్లు చేశారు. మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా ఏడుపాయలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.

**మాఘ స్నానాలకు భారీ బందోబస్తు**
**ఎస్‌పి శ్రీనివాస్ గౌడ్**

ఏడుపాయలోని ఎస్సై ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కానిస్టేబుల్స్, మహిళా పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్న పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏవరైనా పోకిరీలు, లేదా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యార్థులతో కలిసి బోజనం చేసి నిద్రించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సోమవారం రాత్రి సదాశివపేట మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహంలో రాత్రి నిద్ర చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వసతి గృహంలోని వంట గదిని ,డైనింగ్ హాల్‌ను ,స్టోర్ రూను పరిశీలించారు . వసతి గృహంలో పరిశుభ్రత ఇతర సానిటేషన్ పనులపై దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పుష్టికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు . ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి అదనపు కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు నిర్ణీత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాదన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ ,వార్డెన్ కవిత పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

**ప్రజాపక్షం/ హత్నూరః** వివాహేతర సంబందంతో ప్రియుడు మరో ముగ్గురితో కలిసి భర్తను హత్య చేయించిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోజరిగింది. కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం మల్లుపల్లికి చెందిన మాలే నారాయణ 45 భార్యలక్ష్మి పిల్లలతో కలిసి హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ లో నివాసం ఉంటున్నారు. ఒక స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు మల్లుపల్లికి చెందిన కడారి రాకేష్, తో అక్కడ ఉన్న సమయంలో వివాహేతర సంబందం ఉంది .గత నాలుగు రోజుల క్రితం రాకేష్‌తో పాటు మరో ముగ్గురు రెడ్డి ఖానాపూర్ వచ్చి నారాయణను తీసుకొని వెళ్లి పల్పను గ్రామ శివారులో హత్య చేసి ముళ్లపొదలో పడేశారు. ఏం తెలియనట్లు లక్ష్మి తన భర్త కనిపించడం లేదంటూ బంధువులతో కలిసి ఈ నెల 25 న హత్నూర పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు మృత దేహాన్ని గుర్తించారు. అనుమానితులుగా ఉన్న నలుగురిని అదుపులోఇక తీసుకొని విచారిస్తున్నారు. మృతుడు మాలే నారాయణ బందువులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరలు త్వరలో వెల్లడించనున్నట్లు చెప్పారు.



# టి.లింగంపల్లి లో రైతు వేదికలో చోరీ

## రూ65వేలు విలువచేసే వీడియో కాన్సరెన్ పరికరాలు అపహరణ

**ప్రజాపక్షం/రేగోడ్‌ః** మండలంలోని టి.లింగంపల్లి లో రైతు వేదికలో చోరీ రైతు వేదికలో చోరీ జరిగింది రైతులకు వ్యవసాయం పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన వీడియో కాన్పరెన్స్ పరికరాను అపహరించక పోయారు మంగళవారం పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం రైతు వేదికలో వీడియో కాన్సరెన్ పరికరాలు నిర్వహించేందుకు మంగళవారం క్లస్టర్ ఏఈఓ సుభాష్ వెళ్ళగా తాళం పగల గొట్టి ఉంది రైతు వేదికలో లోపలికి వెళ్లి చూడగా రెండు స్పికర్ ఆరు మైకులు కిబోర్డ్ మౌస్ కనిపించలేదు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రైతు వేదికలో తాళం పగల గొట్టి రూపాలు 65000విలువ చేసే వీడియో కాన్సరెన్ పరికరాలు అపహరించక పోయారని ఏఈఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పోచయ్య కేసు నమేదు చేసి దర్యాప్తు చేస్తున్నారు సంఘటన స్థలానికి మండల వ్యవసాయ అధికారి జావిద్ వివరాలు సేకరిస్తున్న పోలీస్ సింబ్బంది

# కొండపోచమ్మ జాతరలో తగ్గిన భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండలంలోని శ్రీ కొండపోచమ్మ జాతరకు రెండవ వారమైన మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. గత వారంతో పోల్చితే ఈ వారం భక్తులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాల ప్రారంభం రోజు భారీ సంఖ్యలో భక్తులు వచ్చినప్పటికీ మంగళవారం భక్తులు తక్కువ సంఖ్యలో రావడంతో జాతరలో దుకణాలు బొసిపోయాయి.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మార్చి 5వ తేది నుండి 25వ తేది వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 54 పరీక్ష కేంద్రానలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలు ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలిన సీసీ కెమెరా నిఘాలో పరీఓలు జరిగేలా అదికారలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఇలాంటి లోటుపాట్లు జరగకుం డా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలుతీ సుకోవలని పరీక్షల నిర్వహణ కోసం సివిల్స్ స్కాడ్స్ బృందం సిట్టింగ్ స్క్వాడ్ బృందం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్, జిల్లా వైద్యాధికారి గాయిత్రి దేవి పోస్టల్ శాఖ, సూపరెంటెండెంట్ మురళి, ఆర్డీఓ అరుణ, జిలాలోని వివిధ డివిజన్ల ఆర్డీఓలు ,రెవెన్యూ అధికారులు పోలీసు శాఖ ,సంబందిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలుచేసిన బండిసంజయ్ పై కాంగ్రెస్ నేతల గరం

**ప్రజాపక్షం హుస్నాబాద్,:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాయుద్ధ నౌక గద్దరుపై అనుచిత వ్యాక్యలను నిరశిస్తు మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో జే ఏ సి మరియుప్రజాసంఘలనాయకులు , కాంగ్రేస్ నాయకుల అధ్వర్యంలో అక్కన్నపేట చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేసిబండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరంతరం సమాజ రక్షణలో పోరాడే తత్వం ఉన్న వ్యక్తి పై కేంద్ర హోంశాఖ సహయశాఖ మంత్రి ఒక ఉన్నత పదవిలో ఉండి గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి కేంద్రానికి సూచించగా కేంద్ర మంత్రి అహకారంతో గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వమని అతడు బిజెపి నాయకులను చంపించాడని అరోపిస్తు చెప్పడం అయన అవివేకానికి నిదర్శనంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అద్యక్షుడు కేడం లింగమూర్తి , సహకార సంఘ చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య, రవిందర్, వల్లపు రాజు సరోజన, రజిత, కైలునాయక్, వీరన్న, నర్సగౌడు, లక్ష్మి , తో పాటు కాంగ్రేస్ నాయకులు,జేఏసి నాయకులు కవ్వలక్ష్మ రెడ్డి, వీరన్నయాదవ్, సారయ్య, మార్క అనిల్, వెన్నరాజు గంపల రాజు, కోమటి సత్యనారయణ, కొహెడ కొంరయ్య, బత్తుల రవిందర్, రమేశ్, జే శ్రినివాస్, రమేస్‌నాయక్, దండి కొంరయ్య, బలాయ్య, తదితరులు పాల్గోన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న డాక్టర్ ఎర్రోల్ల శ్రీనివాస్

**ప్రజాపక్షం/కొమురవెల్లిః** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ మాజీ డాక్టర్ ఎర్రోల్ల శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం అద్భుతంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మళ్ళీ పూర్వ వైభవం వస్తుంది అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏర్పుల మహేష్, ఆలయ సూపరింటెండెంట్ రాములు, ఆంజనేయులు, తాండ్ర సాగర్, విరాట్ బాబు, తదితరులు, పాల్గొన్నారు.

# నరేంద్రమోదీ, బండి సంజయ్‌ల చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని 27 గ్రామాలకు 2 కోట్ల 20లక్షల రూపాలయల నిధులను మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి స్థానిక ఎంపి బండి సంజయ్‌ల చిత్రపటానికి బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొహెడ మండలంలోని 27 గ్రామాలకు ఈజీఎస్ స్పెషల్ గ్రాంట్స్ క్రింద సిసిరోడ్లు మంజూరు కోసం ఖమ్మం వెంకన్న పలుమార్లు బండి సంజయ్ దగ్గరకు వెళ్లిన ప్రతిసారి కోరారని, 2 కోట్ల 20లక్షల సిసిరోడ్లకు ప్రొసీడింగ్ మంజూరు తెప్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు, నిధులు అన్ని గ్రామాలకు వచ్చేలా కష్టపడిన ఖమ్మం వెంకన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాకల చంద్రశేఖర్‌రెడ్డి, ద్యాగాటి సురేందర్, మ్యాకల రజినీకాంత్‌రెడ్డి, చేను తిరుపతి, శివకుమార్, అన్నడి లక్ష్మ రెడ్డి, చిగురు రాజిరెడ్డి, నరాల శ్రీకాంత్, మధుసుధన్‌రెడ్డి, ఏడుమల రాజు, జాలిగం సంపత్, నాగు అజయ్, గంగాడి అనిల్‌రెడ్డి, ఖమ్మం రాజు, లక్ష్మ ణ్, హరీష్, పుట్ట లక్ష్మ ణ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల సమగ్రతను మతసామరస్యాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్

## ధూల్మిట్ట మండల మైనారిటీ సెల్ నూతన అధ్యక్షుడు మహమ్మద్ రఫీ

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** దేశ ప్రజల సమగ్రతను మతసామరస్యాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ ధూల్మిట్ట మండల మైనారిటీ సెల్ నూతన అధ్యక్షులు మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. అన్నారు. మంగళవారం ధూల్మిట్ట మండల మైనారిటీ సెల్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని, అధ్యక్షునిగా మహమ్మద్ షేక్ రఫిక్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ బాషామియా, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రషీద్, కోశాధికారులుగా మహమ్మద్ నిజాం, జహంగీర్, ప్రధాన బాడిసభ్యులు హసీన్, నాసర్,కరిముల్ల, కరీమ్, షేక్ అనిఫ్‌లను నియమిమిస్తూ జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గం ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేసినట్లు ధూల్మిట్ట మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గం ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పాటుగా ధూల్మిట్ట, మద్దూరు



మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు రఫీక్, కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# చోరీకి గురైన ద్విచక్రవాహనం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన తీగలరాజుకు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంచరణ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తిడుగు గ్రామంలో సోమవారం రాజు ఇంటి ముందు బైక్‌ను ఉంచి నిద్రపోగా మంగళ వారం ఉదయం చూసే వరకు ద్విచక్రవాహనం సూపర్ స్ప్లెండర్ కనబడలేదని చుట్టుపక్కల వారిని సంప్రదించినా ఎవరు తెలియదని చెప్ప డంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా గత రెండు, మూడు నెలల్లో రెండు ద్విచక్ర వాహనాలు ఇదే విధంగా చోరీ కావడం గమ నార్హం.

# గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కొడకండ్ల:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం గౌడ్‌లు ఐకమత్యంతో కలిసి ఉండాలని గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తాళ్ల సోమనారాయణ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న చౌరస్తాలో కంఠమహేశ్వర స్వామి ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ్‌లు ఐకమత్యంగా ఉండి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్ గిరగాని క్రాంతిగౌడ్, కమిటి మండల అధ్యక్షుడు దండంపెల్లి సోమయ్య, సీనియర్ జర్నలిస్ట్ బాల్నె వెంకటేష్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్మెట శేఖర్‌గౌడ్, సొసైటీ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి వెంకన్నగౌడ్, కమిటి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల సైదులు, ఉపాధ్యక్షుడు బాల్నె మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మున్సిపాల్టీల్లో వందశాతం పన్ను వసూలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో వందశాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో మున్సిపల్ కమిషనర్లు, ఇతర సిబ్బందితో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో ప్రాపర్టీ టాక్స్, షాప్‌రెంట్స్, ట్రైడ్ లైసెన్స్, ఫీజు, ఇతరత్రా పనులకు సంబంధించి 100 శాతం పన్ను వసూలు చేయాలన్నారుఫిబ్రవరీ మాసం పూర్తయ్యేసరికి అన్ని పన్నులు వసూలు పూర్తి అయ్యేలా మున్సిపల్ సిబ్బంది పనిచేయాలన్నరు. ప్రతి మున్సిపాల్టీల్లో పక్కా ప్రణాళికతో ఫీల్డులో పన్ను వసూలు చేయాలని తెలిపారు. పన్ను వసూలు కోసం మెప్మా అధికారులు,ఇతర సిబ్బంది సైతం పనిచేయాలని సూచించారు.రోజువారి పారిశుధ్య కార్యక్రమాలను ఏలా పర్యావేక్షణ జరుగుతుందో పెండింగ్ బకాయిలు సైతం వసూలు అనే ప్రతిపాదికన చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈకార్యక్రమంలో గజ్వేల్. దుబ్బాక. హుస్నాబాద్, చేర్యాల కమిషనర్లు నర్సయ్య, రమేశ్, మల్లికార్జున్, నాగేందర్, మెప్మా పిడి హనుమంత్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక, జాదం,గంజాయిపై ఉక్కుపాదం - సిపి అనురాధ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** వార్షిక తనికీల్లో భాగంగా మంగళవారం సిద్దిపేట వన్‌టౌన్, మహిళ పోలీస్‌స్టేషన్, టాస్క్‌ఫోర్స్‌కార్యాలయాన్ని, పోలీస్ సబ్సిడి క్యాంటిన్‌ను జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ తనికీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను,సీజ్ చేసిన వాహనాలను,రిసెప్షన్ రికార్డులను, రైటర్‌రూంలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను సిపి అనురాధ నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసుల్లో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకొని సంబంధిత యజమానుల త్వరగా అప్పగించాలని వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్‌కు సూచించారు. అధికారిక సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ఇసుక,జూదం, పిడిఎఫ్ రైస్, అక్రమ రవాణ జరుగుకుండ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులను నమోదు చేయాలని సూచించారు. పోలీ స్టేషన్ చుట్టు పరిసర ప్రాం తాలు, పోలీస్‌స్టేషన్ రికార్డు, సిడిఫైల్స్ తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి మధు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి రవీందర్, సిఐలు వాసుదేవరావు, దుర్గ, రమేశ్, జానకీరామ్‌రెడ్డి,శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, నర్సింహరావు, పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఫోటో28ఎస్‌డిపిటి 4ఎ: వన్‌టౌన్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి అనురాధ

# దేవాలయానికికు గ్రానెట్ అందజేసిన ఎంఎల్ఏ హరీష్‌రావు..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం బొగ్గులోనిబండ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ దేవాలయంకు మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్ఏ హరీష్‌రావు ఒక లక్ష ఇరువై వేల రూపాయల విలువ చేసే గ్రానెట్‌ను విరాళంగా అందజేశారు. మంగళవారం ముదిరాజ్ కులానికి చెందిన గ్రామ ఆలయ కమిటీ సభ్యులకు హరీష్‌రావు అందజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న ముదిరాజ్ కులదైవం పెద్దమ్మ దేవాలయానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని మాజీ మంత్రి హరీష్‌రావును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కలిసి గ్రామ పెద్దలు కోరడంతో స్పందించిన హరీష్‌రావు ఆలయ కమిటీకి తనవంతుగా గ్రానెట్‌ను అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అడగగానే దేవాలయానికి సహకారం అందించిన హరీష్ రావును ఆలయ కమిటీ సభ్యులు,ముదిరాజ్ కుల సంఘం నాయకులు క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరి నర్సింలు,అందె పోచయ్య,బైరి రాజు,అందె బాలయ్య,అందె కనకయ్య,అందె చంద్రం,బర్రింకల బాబు,అందె చంద్రయ్య,అందె నర్సింలు,అందె ముత్యం,అందె స్వామి తదితరులు పాల్గోన్నారు.

# బస్టాండ్ పరిసరాలను చదును చేయించిన ఎస్ఐ లింగారెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని బస్టాండ్‌లో టూ వీలర్ పార్కింగ్ కొరకు బస్టాండ్ ఎదురుగా ఉన్న స్థలంలో డోజర్‌తో ముళ్ల చెట్లను ఎస్ఐ లింగారెడ్డి తొలగించి చదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తమ యొక్క వాహనాలను రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా చదును చేసిన పార్కింగ్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్ రాజకుమార్, తదితరులున్నారు.

# వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కళ్లెం రోడ్డులో గల వృద్దాశ్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వయోధికుల సంక్షేమం, వారికి అందిస్తున్న సేవలు, ఆశ్రమ నిర్వహణ, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేసి ఆరా తీశారు. అనంతరం జేసి మాట్లాడుతూ వృద్దులకు అందించే సేవలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా వారిలో మానసిక ఆందోళన దూరం అవుతుందన్నారు. ఆయన వెంట డిడబ్ల్యూవో ఫ్లోరెన్స్, ఎఫ్ఆర్‌వో రాజు, ఆరోగ్యశాఖ పీవో భాస్కర్, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కవులు కళాకారులు సమాజానికి కళ్లవంటివారు

## లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కవులు, కళాకారులు సమాజానికి కళ్ళవంటి వారని లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు అన్నారు. పూర్వ జిల్లా గవర్నర్, కవి, రచయిత లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం రాత్రి లయన్స్‌క్లబ్ జనగామ, జనగామ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్ఎస్ఆర్ లయన్స్‌భవన్‌లో ఏర్పాటుచేసిన అభినందన సమావేశానికి అధ్యక్షుడు వై సంజీవ రెడ్డి అధ్యక్షత వహించగా పరుశరాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పజ్జూరి జయహరి, శ్రీబాష్యం రఘు, నాగబండి రవీందర్, కొలిపాక బాలయ్య, లగిశెట్టి ప్రభాకర్, జి కృష్ణ, గుగ్గిళ్ల నరసయ్య, పెట్లోజు సోమేశ్వరచారి, శంకర్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, కృష్ణజీవన్ బజాజ్, పులగం సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆద్వర్యంలో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకంలో భాగంగా రైతు భరోసా పథకం రైతులందరికి ఖాతాలో ఎకరానికి రూ.6వేల చొప్పున సంవత్సరానికి రూ.12వేలు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 4,41,911మంది రైతుల ఖాతాలో నగదు జమకావడం జరిగిందన్నారు. రైతును రాజుగా చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆనందంతో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ డైరక్టర్ అందె యాకయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మండల యూత్ అద్యక్షులు దూదిమెట్ల యాకన్న, మండల మహిళ అధ్యక్షురాలు అందె శ్రీవర్ణ, పట్టణ అధ్యక్షులు రవీందర్, ఏఎంపీ డైరక్టర్లు ఈదయ్య, క్రాంతి కుమార్, వెంకన్న, నాగరాజు, రమేష్, టౌన్ యూత్ అద్యక్షులు గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** సీఎం రేవంత్‌రెడ్డి రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ రైతు బాంధ వునిగా మారారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిల ఆదేశాల మేరకు రైతుభరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాలలో డబ్బులు జమచేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో పేదలు, అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ మంజుల భాస్కర్, నాయకులు జలగం కుమార్, కమ్మగాని నాగయ్య, గంగు కృష్ణమూర్తి, పెనుగొండ రమేష్, గాదెపాక భాస్కర్, బైరు బార్గవ్, భాస్కర్, గోనె మహేందర్‌రెడ్డి, పోగు శ్రీనివాస్, ఆదినారాయణ, రమేష్, మణెమ్మ, ఐలేష్, చిలువేరు సంపత్, ఎండీ సలీం, కత్తుల సీతారాములు, కారుపోతుల శ్రీనివాస్, నరసింహారావు, ఎల్లయ్య, వెంకన్న, అయోధ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన



బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య తండ్రి బండారి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి నాయకుడు కాసర్ల అరవింద రెడ్డి, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచందర్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మరణించిన రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలు తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకు లు దేశెట్టి సునీల్, బిజెపి పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్యం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రజలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్‌కుమార్‌లు అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆదేశానుసారం మంగళవారం జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలను అందించేందుకు ఒక్కరోజు శిక్షన ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ శిభిరాన్ని ఉద్దేశించి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ జాతీయ నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలను ప్రజలకు అందించినట్లయితే గ్రామస్తాయిలో ప్రజలకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇచ్చే ఆరోగ్య కార్యక్రమాలు, సేవలు మెరుగుపడి వైద్యారోగ్య శాఖపై నమ్మకం పెంపొందించే దిశగా శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. స్త్రీలకు గర్భిణీ స్త్రీలు, పిల్లలు, యుక్త వయస్సు వైద్య సేవలతో పాటు కుటుంబ సంక్షేమంలోని నియంత్రణలో పాటించాల్సిన తాత్కాలిక పద్దతులు, శ్వాత పద్దతులపై, సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, రోగి హక్కులు భద్రతపై సమగ్ర శిక్షణను కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ చిరంజీవి, డిక్యూఏఎం శరత్, డెమో సంపత్, హెచ్‌ఈవో సురేష్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## గూడ్స్ వాహనాలలో రైతు కూలీల ప్రయాణం ముప్పు

**స్థానిక ఎస్ఐ గన్నమనేని శ్రవణ్ కుమార్**



**ప్రజాపక్షం/చిట్యాల:** గూడ్స్ వాహనలలో రైతు కూలీల ప్రయాణం ముప్పు అని ప్యాసింజర్ వాహనాలలోని ప్రయాణం చేయాలని స్థానిక ఎస్ఐ గన్నమనేని శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ఎస్ఐ పోలీస్ సిబ్బందితో మండలంలోని పలు గ్రామాలలో రోడ్డు భద్రత నియమాల జాగ్రత్తల గురించి వాహనదారులకు, ప్రజలకు వివరించారు. మండల కేంద్రంలో వ్యవసాయ కూలీలు గూడ్స్ వాహనాలు పరిమితిని మించి వెళ్లడం గమనించి ఆయన మాట్లాడుతూ, గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరించి రైతు కూలీలు ప్యాసింజర్ వెహికల్ లో మాత్రమే ప్రయాణించాలని గూడ్స్ వెహికల్ ప్రయాణించకూడదని, అలా చేస్తే గూడ్స్ వాహనాల యాజమానలు పరిమితిని మించి రైతు కూలీలను ఎక్కించుకోవడం వలన వాహనం కంట్రోల్ తప్పి యాక్సిడెంట్లు జరుగుతాయని, వాహనాలు యాక్సిడెంట్ అయిన ఇన్సూరెన్స్ వర్తించదని, అలాగే రైతు కూలీలు వారి మైనర్ పిల్లలకి ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని అలా చేస్తే వాహనం ఇచ్చిన యజమానిపై కేసులు అవుతయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మధుసూదన్, కానిస్టేబుల్ సందీప్, సురేష్, నాగరాజు, ఉమెన్ కానిస్టేబుల్ శ్రావణి పాల్గొన్నారు.

## బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడుకు సతీష్ గౌడ్**



**ప్రజాపక్షం/టేకుమట్ల:** పద్మ శ్రీ అవార్డులు బిజెపి అవార్డులు కావని అవి జాతీయ అవార్డులని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు గద్దరని తెలంగాణ ఉద్యమంలో ఆటపాటతో యావత్ తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసిన యుద్ధనౌక గద్దర్ అని ఆయన అన్నారు. గద్దర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేకుంటే తెలంగాణ సమాజం క్షమించదన్నారు.గద్దర్ గురించి మాట్లాడే స్థాయి అర్హత లేని బండి సంజయ్ బేషరతుగా గద్దర్ కు, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## రాజ్యాంగం భారతదేశాన్ని బలమైన ప్రజాస్వామ్యంగా నిలబెట్టింది



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రపంచంలో కెల్లా అతిపెద్ద రాజ్యాంగం భారతదేశాన్ని బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిందని ప్రధానోపాధ్యాయుడు బత్తుల శ్రీధర్ అన్నారు. బత్తుల పరమేశ్వర్ సంస్మరణార్థం ఎంపీయూపీఎస్ అన్నారం పాఠశాలలో గణతంత్ర వేడుకలు సందర్భంగా బత్తుల పరమేశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు వరంగల్ వాసి ఎన్ఆర్ఐ బత్తుల శరత్‌కుమార్ పాఠశాలకు బహుమతులు అందచేశారు. ఈ సమావేశంలో ఏఏపీసీ ఛైర్మన్ నీలమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌శర్మ, భద్రయ్య, సోని, దీపిక, రత్నకుమారి, సత్యనారాయణ, రిటైర్డ్ హెచ్ఎం రవీందర్, గ్రామపెద్దలు వీరభద్రం, వెంకటేశ్వర్లు, వాసు, మహేందర్, యువ నాయకులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి నియోజకవర్గ పై 'సిరికొండ ఫోకస్'



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషిచేసి రాష్ట్రం సాధించి భూపాలపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి తొలి తెలంగాణ స్పీకర్ గా బాధ్యతలు నిర్వహించిన సిరికొండ మధుసూదనా చారి తనయుడు డిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ నియోజకవర్గంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. మంగళవారం నియోజకవర్గంలోని చెల్పూర్, భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడ పోటీలలో సిరికొండ ప్రశాంత్ పాల్గొనడంతో మళ్లీ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా క్రీడాకారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మన శరీరానికి ఎంతో దోహదపడుతా యని, మానసిక ఉల్లసాన్ని ఎంతో మెరుగు పడేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆటలు తప్పకుండా ఆడాలని, ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలన్నారు. ఈ క్రీడలు పార్టీలకు అతీతంగా వారి అభిమాన పిలుపు మేరకు రావడం చాలా సంతోషంగా ఉందని, వాలీబాల్ క్రీడ దగ్గరకి వచ్చి టాస్ వేసి క్రీడాకారులతో పరిచయ కార్యక్రమంచేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సిరికొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ లెనిన్

**ప్రజాపక్షం/దతాలపల్లి:** మండలకేంద్రంలోని జోతిరావు పూలే అశ్రమ పాఠశాలను మంగళవారం అకశ్మికంగా తనికి చేశారు.ఈ సందర్బంగా పాఠశాలలోని రికార్డులను,క్లాస్ రూములను,వంటశాలను తనిఖీ చేశారు.పదవ తరగతిలో విధ్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించి.గణితం సబ్జెక్టును బోదించారు.విద్యార్థులు కష్టపడి చదువుకోవలని ఆయన సూచించారు.తహసిల్థార్ చంద్ర రాజేశ్వర్,ఎంపిడివో వివేక్రమ్,ఎంపివో అప్సర్ పాష,పంచాయతి కార్యదర్శి వెంకన్న,తదితరులు పాల్గోన్నారు.

## ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేర్చాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర చైర్మన్ గోదుమల కుమారస్వామి కోరారు. మండల కేంద్రంలోని గౌడ సహకార సంఘం భవనంలో ఆ వేదిక మండలస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథజగా హాజరైన కు మారస్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటుకోసం పార్టీలకతీతంగా సబ్బండ కులాలు ఉద్యమాలు చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడింది కానీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదని ఆవేధన వ్యక్తం చేశారు. గత పదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం ఉద్యమకారులను పక్కన పెట్టిందన్నారు. కేసులతో ఉద్యమకారులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు పార్టీలకతీతంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు నారగోని సోమయ్య, చీటూరి రామచంద్రు, గాదెపాక యాకయ్య, ఐరోన్ల మార్కెండయ్య, రాములు నాయక్, అనుముల అంజీరావు, ఎడవెల్లి దండయ్య, గుగ్గిల్ల ఎల్లయ్య, పూజారి యాకయ్య, కడారి సోమన్న, శ్రీనివాస్, మాచెర్ల దత్తు, కట్కమోజు ఉపేంద్రచారి, ఆరూరి రమేష్, కూటికంటి సోమయ్య, పాలాస సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్లాంట్ ను బహూకరించిన పూర్వ విద్యార్థులు




**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం లోని గరిమిళ్ళపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలకు 1987 1988 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మినీ వాటర్ ప్లాంట్ ను బహుకరించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, చదువుకున్న బడికి రుణం కొంతైనా తీర్చుకోవాలని అందరి నిర్ణయం మేరకు అనుకున్న గడువుకు 40 వేల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ను బహూకరించినట్లు తెలిపారు. విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దా సారపు సదానందం మాట్లాడుతూ, పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి మనం చదివిన బడి కి ఆర్థిక సహాయం చేయాలనే దృక్పథంతో చేయుత అందించాలని మనస్పూర్తిగా కోరుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీ తిరుమల లచ్చిరెడ్డి, పూర్వ విద్యార్థులు రమాదేవి, రవీంద్ర చారి, ఉపాధ్యాయులు మల్లయ్య, గంపల స్వామి, పాల్గొన్నారు.